# తిపిరి

– కళ్ళేపల్లి తిరుమలరావు



**కుంగిపోయిన తాటాకింటి వసారాలో చెక్క దాని మీద నాలుగైదు దుప్పట్లతో సాపుగా పరిచిన మెత్త. దాని మీద గుమ్మడికాయంత ఇస్త్రీపెట్టెతో గుడ్డలు సాపు చేస్తోంది తిపిరి.**

వల్లటి పొక్కంటి ఈర్లంకమ్మ ఊళ్లో నుంచి ఇంటికొచ్చింది. ఏనుగంత బట్టల మూటను చవ్వన ఇంటి వసారా అరుగుమీద వదిలింది. ఫక్కనే ఉసూరుమంటూ చతికిలపడింది నడుం పట్టుకుని–

పచ్చిచేపలు తరుగుతున్న కాశి, ఇంటిదురుగా ఉన్న కాలవలోంచి బావల్లోకి నీళ్లు మోస్తున్న ఈసి, పర్రలో బడిలోంచి బుడ్డది, బుడ్డోడు – అంతా ఈర్లంకమ్మ చుట్టూ చేరారు.

నానమ్మ తెచ్చిన పొట్లంలోంచి చేగోడీలు తింటూ మధ్య మధ్య నానమ్మ వంక చూస్తూ "నానమ్మ, బుజ్జిమావయ్యొచ్చాడు" అంది కాశి.

"యావే తిపిరే, మీ తమ్ముడొచ్చాడా?" అంది ఈర్లంకమ్మ తాగే తాగే మంచినీళ్లు ఆపి.

"బియ్యం మూట తెచ్చాడు నానమ్మా. అమ్మ మొకం జూసి దెబ్బేంటని అడిగాడు....." ఇంకా ఏదో అనబోయింది ఈసి " ఆపవే ముదికందా! పెద్దోళ్ల మజ్జిలో నువ్దేనికసలు?! బావల్లోకి నీళ్లు మొయ్‌ఫో!" అని తల్లి కసురుకోవటంతో అక్కడి నుంచి వెళ్లిపోయింది.

ఈర్లంకమ్మ, తిపిరి నీళ్ల బావల్లో సున్నం, సోడా, చౌడు పోసి కలతిప్పి కమ్ము తయారుచేశారు. బావల్లోనాను తున్న బట్టల్ని ఒక్కొక్కటి తీసి నీళ్లు పిండి తల్లికీ, నానమ్మకీ అందిస్తోంది ఈసి. వాళ్లు వాటిని కమ్ములో ముంచి లేపి కమ్ము ఇంకటానికి నులక మంచం మీద ఓడేస్తున్నారు.

మడత మంచం పట్టాని కమ్ములో ముంచి లేపుతూ "చంద్రావొచ్చాడా?" అంది ఈర్లంకమ్మ.

సమాధానం చెప్పలేదు తిపిరి.

వెన్నెల, మంచు కలిపి విరుస్తూ కురుస్తున్నాయి. ఇళ్ల నెత్తి మీద పొగ కిరీటాలు పెడుతోంది. మషాల మధ్యన ఉడుకుతున్న చేపల వాసన లీలగా వీస్తోంది. పీర్ సాయిబ్బు "సోడే! గ్యాస్ సోడే!" అనరుస్తూ సోడా బండితో ఇల్లిల్లూ తిరుగుతున్నాడు. మర్రిచెట్టు మొదట్లో కూచున్న జనానికి " చతురంభోదివరీత భూవలయు రాక్షదక్షక్షామీ ఖరాయుత దండమ్మునే ధరించు ఈ ఖరమే......" అంటూ కాటిసీను విరగదీసి చూపిస్తున్నాడు బోసిముఖం బిచ్చింగాడు.

కమ్ములు పిండటం అయిపోయింది.

"ఒసే తిపిరే నేను ఎల్లాయి సుడతాలేగానీ నువ్వెల్లి కూడూ కూరా సంగచ్చూడు" అని ఎల్లాయి పొయ్యి ఉన్న చుట్టింట్లోకి వెళ్లింది ఈర్లంకమ్మ. దీపం వెలిగించింది.

నాలుగేళ్ల క్రితం సరిగ్గా ఇలాగే ఎల్లాయి వేస్తోంది ఈర్లంకమ్మ. గంగయ్య ఇస్త్రీ చేస్తున్నాడు.

"బావా మీ అబ్బాయిని బందరకోటోళ్లు కొట్టి సంపేత్తమన్నారు! తాగి ఎవడి మీదకో ఎల్లాడంట!" అంటూ కంగారుగా వచ్చాడు బిచ్చింగాడు.

"ఆ!......" అంటూ వెనక్కి విరగదీసుకు పడిపోయాడు గంగయ్య.

ఈర్లంకమ్మ బొట్టు రాలిపోయింది.

పొంతకుండని ఎల్లాయిపొయ్యి మీద కెక్కించింది ఈర్లంకమ్మ. దాని గుండెలదాకా నీళ్లు పోసింది. మూతికి గుడ్డాకటి వాసిని కట్టింది. కమ్ములు పిండిన గుడ్డల్ని తీసుకొచ్చి దాని చుట్టూ చుట్టింది. కాలవవతల చిట్టడవిలోంచి కొట్టుకొచ్చిన మడవుల్లల్ని పొయ్యిలో దిట్టంగా కూర్చి మంటపెట్టింది.

హఠాత్తుగా "అత్తో! నన్ను సంపేత్తన్నాడు!!" అన్న కేక వినపడటంతో చక్‌మని చుట్టింట్లోంచి బయటపడింది. పాకలో కెళ్లింది. ఊగుతున్న మసుకలాంతరు వెలుతురులో కోడల్ని కొడుకు గోడకేసి తన్ని పెట్టి పీక పిసకటం కనిపించింది.

"ఒరే ఇందిరి నా బట్టా! దాన్నొదులా!" అంటూ పరిగెత్తింది. తల్లికేక వినగానే పెళ్లాం పీక వదిలాడు చంద్రావు. చేతికందిన వస్తువును పుచ్చుకుని వెనక గుమ్మంలోంచి తూలుతూ పారిపోయాడు.

గొంతు పట్టుకుని ఇవతలి కొచ్చింది తిపిరి.

కాసిని మంచినీళ్లు తాగి "నువ్వు లేపోతే ఇవాళ నన్ను సంపేసేవోడత్తా. నువ్విందాక ఊళ్లోకెల్లాక వొచ్చాడు. మొన్నొకనాడు నాక పూటంతా ఆ పాలీల బట్లు పొడిస్త్రీ చేశాడుగా. ఆ పాతిక రూపాయిలూ ఇత్తావా, సత్తావా అని కుచ్చుంటే – నా దెగ్గిర లెవ్వు మీయమ్మ ఊళ్లోకెల్లిందని చెప్పా. మాటాడకుండా ఎల్లిపోయాడు.

మల్లా ఇప్పుడొచ్చి అదే మాటంటే – బయింబయింగానే " నువ్వు కూలోడివా ఏంటి ఇంటి పనికి కూలి తీసుకుంటాకి? అన్నా. అంతే డొక్కల్లో డొక్కల్లో పొడిసి......." ఆ పైన నోరు పెగలక అత్తను వాటేసుకుంది. కళ్లెంట నీళ్లు కారుతున్నాయిగానీ ఏడవటానికి నోరు పెగలటంలేదు.

నలుగురు పిల్లలూ వచ్చి వాళ్లిద్దర్నీ చుట్టుకుని గావురుగావురుమన్నారు. ఈర్లంకమ్మలో కూడా ధైర్యం సడలిపోయింది ఏడ్చేసింది. డెబ్భయ్యేళ్ల వయసులో తన యాతనను తలచుకుని తని వితీరా ఏడ్చింది. అమాయకురాలైన కోడల్ని, వెలుగారిపోయిన ముఖాలతో, బొంతగుడ్డ పీలికలతో బిక్కుబిక్కుమంటున్న మనవరాళ్లని చూసి చూసి కుళ్లికుళ్లి ఏడ్చింది.



తన ప్రారబ్దమని సరిపెట్టుకోవాలో, కోడలి తల రాతని ఏడవాలో, మనవరాళ్ల ఖర్మమని అంతా కట్టకట్టుకుని కాలవలో దూకాలో, వేపచెట్టుకు ఉరేసుకోవాలో తెలియటంలేదు.

'పొద్దత్తమానం ఎయికిలుబొయికిలు పొడయ్యే దట్టు కష్టం చేత్తం. సాయింత్రానికి ఈ వా గుడ్డతో తన్నులు తింటం. తాగుతున్నాడు. బరిత్తన్నాం. పైసా ఇవ్వపోయినా వొచ్చినవ్వడల్లా ఇంత ముద్ద పడేత్తన్నాం. కొంపలో వొస్తువులన్నీ దొబ్బుకుపో తున్నా ఊరుకుంటున్నాం.

పీకె పిసికి సంపుతుంటే ఏం జెయ్యాలి?

ఈర్లంకమ్మ మనసు ఉడుకుతోంది.

మరునటిరోజు తెల్లారగట్ట మూడింటికే నిద్ర లేచింది కోడల్ని, మనవరాళ్లని లెగ్గొట్టింది. బాగా ఉతికి కమ్మటి వాసన వస్తున్న బట్టల్ని ఎల్లా యిపొయ్యి మంచి తీశారు. అంతా కాలవకు ఏరుకున్నారు. వలుగురూ నాలుగు బండల మీద వడి ఉతకటం మొదలెట్టారు.

బేడిశాలు, చేదుపక్కిలు, మేమ్మెజు – కాళ్ల చుట్టూ చేరి చిటుక్కుచిటుక్కున కుడుతున్నాయి.

చీకటింకా చిక్కగానే ఉంది. మిణుగురు పురుగులు తుమ్మపొదల మీద విడుకుతూనే ఉన్నాయి. ఇలకోళ్ళు గీజురుమంటూనే ఉన్నాయి. అవ్వడవ్వడూ బాపురుకవ్వ "బెబ్బెబ్బే!" అంటూనే ఉంది. కాలవ అవతలి గట్టున ఇద్దరు ముగ్గురు మగాళ్లు లుంగీలు పైకెత్తి కూచుంటున్నారు.

కొండంత బరువున్న జంపకానా ఉతుకుతోంది ఈర్లంకమ్మ. ఆ బరువుకు రెక్కలు వటవటమం టున్నాయి. గుండె తోడుకుపోతోంది. శెట్టిగారి జంపకానా అది. శెట్టిగారికి తలకు ఆముదం పెట్టుకునే అలవాటు. ఆముదం, వాడికలు! తాడి కలుగా జంపకానాకు దిట్టంగా వట్టింది. గుడ్డ వలుగుతున్న కొద్దీ దిగుతోంది మురికి.

ఊపిరి బిగదీసుకుని బలంగా లుంగమ పైకెత్తింది. చక్‌మని గుండెకాయికేదో అయింది. వెవక్కి వాలి పోయింది. వోట్లోంచి కొద్దిగా నెత్తురు కారింది. తల వాలింది. ఈర్లంకమ్మ చచ్చిపోయింది.

తెరుచుకున్న ఆమె కళ్లలో 'కోడల్ని, పిల్లల్ని కొడుకేం చేస్తాడో!'అన్న భావం మాత్రం మిగిలిపో యింది.

ఊళ్లోకెళ్లటం, డబ్బులొసువులు చేయటం – అన్నీ తిపిరి నెత్తిమీద కొచ్చేశాయి. ఎమ్మెల్యే మొగుడు పోతే ఆ సీటు పెళ్లానికొచ్చినట్టు.

తల్లి దినంరోజున కాలవలోంచి నీళ్లు తెచ్చే ఇత్తడి బిందెను అమ్మేశాడు ఇంద్రావు. ఆ డబ్బుల్తో అక్కాయిగాణ్ణి, బుక్కాయిగాణ్ణి వెంటే సుకుని తాగుడు, ఈలలు, చప్పట్లు–ఆగమాగం చేశాడు.

తాగుడు, గుద్దుడు –తలకాయ మాంసం కబుర్లు ఇలా ఉండగా కాలం మారింది. వావలు దిగుతున్నాయి.

వట్టింట్లో ఒక మూల దేవదారు బల్లమీద ఇస్త్రీ చేస్తోంది తిపిరి. ఈసి జీడికాయలో పిన్నీసు గుచ్చి మడవుల్లల మార్కు లేస్తోంది. కాశి బిచ్చింగాడి పిల్లల్తో కాలవవతల చిట్టడివిలోకి మడవుల్లలకోసం వెళ్లింది. బుడ్డపిల్లలిద్దరూ వరలో బడికి 'ఆఅలు' దిద్దుకోవటానికి వెళ్లారు.

ఈర్లంకమ్మ పెద్దదినం రోజున 'ముసలమ్మని నువ్వే సంపేశావ్! ఆడట్టా తాగి తందనాలాడత న్నాడంటే అదీ నీలోనే ఉంది!' అని అంతా తిపిరిని తలోక మాటా అన్నారు.

తిపిరి గావుర్న ఏడ్చేసింది.

మొగుడి తాగుడికి, అత్త చావుకి తవెట్టా కార ణమో తిపిరికి అర్థంకాలేదు.

'మొగుడు సెప్పినట్టు, అత్తమావలు సెప్పినట్టు ఇనాలి. ఎదిరికిచ్చకూడదు. అనుకూలంగా మసు లుకోవాలి. వొళ్లొంచి పనిపాటలు సూసుకోవాలి.' తన తల్లిదండ్రులు తనకి ఇంత వరకే చెప్పారు. అంతకంటే పిసరంత కూడా ఎక్కువేదీ తవకు తెలీదు. ఇవ్వడైతే గుడ్డలు మోసుకుని ఊళ్లోకె ళ్తోందిగానీ మొన్నటిదాకా వుట్టింటి నట్టుగూడెం, అత్తింటి ఉల్లింగిపాలెం తప్ప మూడో చోటేదీ తెలీదు. పెళ్లయిన కొత్తల్లో ఇంద్రావు సినిమాకి తీసుకెళ్తే తయితక్కలాడే కుర్చీలో కూచోటం చేతకాక జారి కిందపడిపోయింది.

పంగలకర్రలోంచి దూసుకొచ్చిన గోలీకాయలాగా నట్టింట్లోకి తేలాడు ఇంద్రరావు. పోలీసోళ్ళు గాలిం చొదిలివట్టు ఇల్లంతా తొలిచేశాడు. పైసా దొరక లేదు.

"కేడీలంజా ఏంటి విన్నా మేస్టారుగాడికి చెయి త్తన్నావ్?!" అంటూ తిపిరి గుండెల మీద తన్నాడు.

"నీకు తెలవదా వేనెట్టాటిదాన్నో. బట్టల డబ్బు లిత్తంటే తీసుకున్నావంతే" ఏడుపు దిగమింగు కుంటూ అంది తిపిరి.

'ఆ డబ్బులిటుతే!"

"బియ్యం తెచ్చేశాగా"

"మొగుడొత్తాడు. ఆడికి పదో పరకో ఇద్దారని లేదు! బియ్యం కావాలి లంజికి!" అంటూ మీద గుద్దాడు.

అడ్డొచ్చిన ఈసిని జుట్టు పట్టుకుని నిట్రాడుకేసి ఈడ్చికొట్టాడు. ఈసి తల పగిలింది.

తిపిరి ఒళ్ళంతా వెతికాడు. లాభంలేదు.

తెచ్చుకున్న సారా పాకెట్లు ఖాళీ చేశాడు.

కాసేపు కిందకీ మీదకీ తిరిగిన అతని చూపులు. ఇస్త్రీ పెట్టె మీద నిలిచిపోయాయి.

తిపిరికి గుండె ఆగినంత పనైంది.

బల్ల దగ్గరకెల్లి వేలితో ఉమ్ము తడి తీసి పెట్టె మీద అనించాడు. 'సర్రర్' మంటూ లాగేసింది పెట్టె. పుల్లు కాకలో ఉంది.

తను, తన పిల్లలు ఇవాళ ఇట్టా మెతుకు వాసన చూస్తున్నారంటే కారణం ఆ 'పెట్టెమా తల్లే' దాని దయ వల్లే నాలుగు డొక్కలూ ఆడగలుగుతున్నాయి.

దాన్నే ఎత్తుకుపోతున్నాడు మొగుడు.

బరబరా వెల్లి పెట్టె మీద చెయ్యేసింది తిపిరి. చెళ్ళున చెంపమీద కొట్టాడు చంద్రరావు. అయినా

## కాజోల్ కొత్తపాట

అందరూ ఫిబ్రవరిలో జరగబోయే తన పెళ్ళి గురించీ, తాను సినిమాలు మానేస్తున్నానన్న విషయం గురించీ తర్జన భర్జనలు పడుతుండడం చూసి కాజోల్ ఇలా అంటోంది. నాకూ పెళ్ళి చేసుకోవాలని తొందరగానే వుందిగాని మంచి ఆఫర్లు వస్తుండడంతో కాదనలేకపోతున్నాను, ఇప్పుడు తాజాగా వెంకటేష్‌తో ఒక సినిమాకి బుక్ అయ్యాను. అందుకని ఆ సినిమా అయ్యాకే పెళ్ళి గురించి ఆలోచిస్తాను అంటోంది.

వదల్లేదు తిపిరి. దొంగవారుణివాహిని అతని కడుపులో దారుణంగా రగిలింది. అమాంతంగా పెట్టెత్తి తిపిరి చెంపకానించాడు.

"అమ్మో!"అంటూ పడిపోయింది తిపిరి. ఏనే వాడి ధైర్యం పిగిలిపోయేట్టు ఏడుస్తూ స్పృహ తప్పింది. అరచేతి వెడల్పున తోలూడిన ఆమె చెంప నుంచి బావిలో నీరూరినట్టు నెత్తురు ఊర సాగింది.

అంటుకున్న చెంపతోలు ఇగిరిపోయి అంత లెక్కలా పెట్టెపాదం నల్లబారింది.

తల్లి పడగానే ఈసి వెల్లి పెట్టెను పట్టుకుంది.

ఇంద్రరావు పెట్టెను ఈసి నెత్తి మీద పెట్టాడు. కమురుకంపుకొడుతూ జుట్టు కాలిపోయింది. తలను వేడి తాకేలోపే పక్కకు జారింది ఈసి. మసిగుడ్డతో తల మలుముకుంది. తల్లి దగ్గరికెల్లింది.

పెట్టె తెరిచి ఒడుపుగా నిప్పల్ని నేల మీద పారేశాడు ఇంద్రరావు., ఎలవాకడ్డీ మీదున్న గోనె సంచిని నర్రున లాగి అందులో పెట్టెను మూట గట్టసాగాడు.

ముఖం మీద నీళ్లు పడగానే కళ్లు తెరిచిం చింది తిపిరి. మంటపుడుతున్న చెంప నుంచి నెత్తురు కారుతోంది. నెత్తి మీద జుట్టు కాలి పోయి వికారంగా ఉన్న కూతుర్ని, ఇస్త్రీ పెట్టెను మూటగడుతున్న మొగుణ్ణీ చూసింది.

సంవత్సరాలుగా తిపిరిలో రగులుకుంటున్న ఆక్రోశం ఆవేశంగా మారింది. తన పిల్లను గద్ద తన్నుకుపోతున్నప్పుడు తల్లి కోడి ముఖంలో కనిపించే బాధ, కసి ఆమె నరనరాల్లో పొంగులెత్తాయి.

"తలుచుకోర నీ తాతలను ముత్తాతలనన్నాడా వహవ్వా!

సంగరరంగ విహారా వీరా క్షాత్తవ సంహారా!


అరెరెరెరే!.........." బిచ్చింగాడి నాటకాల గొంతు ఎక్కడో ఖంగుఖంగుమంటోంది.

పాములా లేచి, లేడిలా గెంతి, సింహంలా ఇంద్రరావు మీదకు దూకింది తిపిరి. ఇస్త్రీపెట్టెలో బొగ్గులేయటానికి వాడే పటకారుతో అతని నెత్తి చితక్కొట్టింది.

ఈసిలో సత్తువ వెల్లువైంది. ఇస్త్రీపెట్టెను వదిలేసి కూలిపోతున్న ఇంద్రరావు గడ్డం కిందకు చేరింది. తలతో గడ్డాన్ని ఒక్క కుమ్ముకుమ్మింది.

తల్లీకూతుళ్లిద్దరూ కాళ్లూ చేతులు పట్టుకుని ఇంద్రరావుని గుమ్మంలోంచి బయటకు విసిరేశారు. వేపచెట్టుకు తగులుకుని గొంగళిపురుగులా చుట్టుకుపోయాడు.





## 'రెఫ్యూజీ'లో అమృతాసింగ్

తన కంటే చిన్నవాడైన సైఫ్ అలీఖాన్‌ని ముగ్గులోకి దింపి, పెళ్ళి చేసుకున్న అమృతా సింగ్, ఒక పాపకి తల్లి అయ్యాక మళ్ళీ పాత రోజులు గుర్తుకు వచ్చి, ఖాళీగా వుండలేక సినిమాలు చేస్తానని ప్రకటించేసరికి జె.పి.దత్తా తన 'రెఫ్యూజీ' సినిమాలో పెట్టుకున్నాడు. మళ్ళీ ఇలా తల్లులందరూ తిరిగి ప్రవేశం చేస్తున్నారన్నమాట.